# పత్రికాప్రకటన

23.08.2018

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమల అభివృద్ధి మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి శ్రీ తలసాని శ్రీనివాసయాదవ్ పిలుపునిచ్చారు. గురువారం రాంగోపాల్‌పేట డివిజన్‌లోని విక్టోరియాగంజ్, బన్సీలాల్‌పేట డివిజన్‌లోని చాచానెహ్రూనగర్ కమిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిభిరాలను మంత్రి సందర్శించారు. విక్టోరియాగంజ్ శిభిరంలో మంత్రి కంటి పరీక్షలు చేయించుకున్నారు. అంతేకాకుండా శిభిరానికి పరీక్షలకోసం వచ్చిన వారితో మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మన ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రత్యేక శ్రద్దతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వివరించారు. కంటి వెలుగు కార్యక్రమం జనవరి నెల వరకు కొనసాగుతుందని చెప్పారు. ఈ శిభిరాలలో ఉచితంగా కంటి పరీక్షలు చేయడమే కాకుండా మందులు, కళ్ళద్దాలు ఉచితంగా అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా అవసరమైన వారికి కంటి ఆపరేషన్లను కూడా ఉచితంగా చేయబడుతుందన్నారు. అనేక మంది ఆర్థిక ఇబ్బందుల కారణంగా సరైన చికిత్సలు చేయించుకోలేక కంటిసంబంధ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. అలాంటి వారిని దృష్టిలో ఉంచుకొనే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శిభిరంలో ఏర్పాట్లు, వైద్యసేవల గురించి మంత్రి ఈ సందర్భంగా పలువురిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు అత్తెల్లి అరుణగౌడ్, హేమలత, డిసి శైలజ, వాటర్‌వర్క్స్ జిఎం సుదర్శన్, ఈఈ సురేష్, ఎస్‌పిసెచ్‌ఓ రాజశ్రీ, ఏఈ రాజశేఖర్ తదితరులు ఉన్నారు.